పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే..

- బీఆర్ఎస్ పార్టీది ఒడిసిన ముచ్చట
- తెలంగాణ పేరిట కల్వకుంట్ల కుటుంబం ధనార్జన
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే..
- ఖానాపూర్ ఒకటో డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ
- రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



ఖానాపూర్ గ్రామ లబ్ధిదారుకు ఇందిరమ్మ ఇంటి పత్రాలు అందజేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. రూరల్ మండలంలోని ఒకటో డివిజన్ పరిధిలోని ఖానాపూర్‌లో 71 ఇళ్లకు బుధవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపూర్, కాలూర్ ప్రాంతాల అభివృద్ధికి రూ.12 కోట్లు మంజూరు చేశామన్నారు. ఇరుగ్రామాలకు కలిపి 133 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైయినట్లు తెలిపారు. మార్కెట్ కమిటీలో పని చేసే 50 మంది కార్మికులకు కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఐకేపీ నుంచి రూ. 20 కోట్ల రుణాలు మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటే అని పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు లేవన్నారు. బీజేపీ దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు దండుకుంటుందని విమర్శించారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా తెలంగాణ పేరిట కల్వకుంట్ల కుటుంబం ధనార్జన ధ్యేయంగా పని చేసిందని ఆయన ఆరోపించారు. డబ్బుల లెక్క తెలియకనే కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ నుంచి బహిష్కంచారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీది ఒడిసిన ముచ్చట అని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో రాష్ట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంగోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగెట్ శేఖర్ గౌడ్, బాగిర్తి బాగారెడ్డి, కాలూర్ మాజీ సర్పంచ్ అగ్గు భోజన్న, మండల పార్టీ అధ్యక్షుడు పైస ఎల్లయ్య, కోర్వగంగాధర్, గంగానర్సయ్య, రాజేందర్ జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానం



న్యావనందిలో యజ్ఞంలో పాల్గొన్న భక్తులు



నగరంలోని శ్రీ లలితాదేవి ఆశ్రమాలయంలో చంద్రఘంట దేవి అవతారంలో అమ్మవారు



మంచిప్పలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



గుమస్తా కాలనీలో కూరగాయల అలంకరణలో అమ్మవారు



కన్యాకా పరమేశ్వరాలయంలో పరివంగడాల అలంకరణలో అమ్మవారు

సిరికొండ/నిజామాబాద్ రూరల్/ : దుర్గామాత మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. బుధవారం చంద్రఘంటా దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సిరికొండ మండలం న్యావనందిలో యజ్ఞం నిర్వహించారు. నిర్వాహకులు అన్నదానం చేపట్టారు.



సీతారాంనగర్‌కాలనీలో యువనేత్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో దుర్గామాత పూజలో పాల్గొన్న భక్తులు

అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

నిజామాబాద్ సిటీ: సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ కేంద్ర కమిటీ నాయకుడు కామ్రేడ్ ముఖ్తార్ పాషా, పైల చంద్రక్కలు పీడిత, తాడిత ప్రజల కోసం పోరాడారని జిల్లా సహాయ కార్యదర్శి పుట్ట వరదయ్య అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని తిరుమల థియేటర్ వద్ద ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ముఖ్తార్ పాషా, చంద్రక్కల 5వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పుట్ట వరదయ్య మాట్లాడుతూ.. ప్రతిఘటన పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి నమ్మిన సిద్ధాంతాన్ని వారు ఆచరించారన్నారు. కార్యక్రమంలో నాయకులు దుద్దు గంగాధర్, సతీష్, శివరాజ్, లక్ష్మణ్ గౌడ్, మందమల్లేష్, సతీష్ పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఆశా వలంటీర్లకు పనిభారం తగ్గించాలి



ధర్నాచౌక్ వద్ద ధర్నా చేస్తున్న ఆశ వలంటీర్లు

నిజామాబాద్ సిటీ : ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా వలంటీర్లకు పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద ఆశా వలంటీర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని డీఎంహెచ్‌వో రాజశ్రీకి వినతిపత్రం సమర్పించారు. అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ ఆశా వలంటీర్లకు ఫిక్సడ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, రిటర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలన్నారు. నాయకులు సుకన్య, రేణుక, సబిత, ఇందిరా, శైలజ, సుజాత, దివ్య, భాగ్య పాల్గొన్నారు.

మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



నిజామాబాద్ రూరల్: తన ఆస్తిని తెలంగాణ కార్యాలయం కోసం త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని శబ్దతరంగిణి సంస్థ సభ్యులు పేర్కొన్నారు. నగరంలోని సరస్వతినగర్‌లో గల శబ్దతరంగిణి సంస్థ కార్యాలయంలో బుధవారం కొండా లక్ష్మణ్ బాపూజీ వారోత్సవాల సందర్భంగా కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి విశ్రాంత ఆచార్యులు, వ్యవస్థాపక అధ్యక్షులు సేర్ల దయానంద్ పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వై.గోవర్ధన్‌గౌడ్, కార్మిక నాయకుడు రాపెల్లి శ్రీనివాస్, కొండి రమేశ్, ఆడెపు లింబాద్రి, ప్రకాశ్‌గౌడ్, గీతా లక్ష్మీనారాయణ, గట్టు రామనాథ్, బాబురావు, భాస్కర్, కొండ్ల పెంటయ్య తదితరులున్నారు.

తండాలో సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్ రూరల్: మోపాల్ మండలంలోని మంచిప్ప హనుమాన్ తండాలో మౌలిక సదుపాయాలు కల్పించాలని తండాకు చెందిన నవీన కృష్ణ, సునీత డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఎంపీడీవో రాములు నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తండాకు వచ్చే ప్రధాన రహదారి చిత్తడిమారిందన్నారు. డ్రెయినేజీలు సరిగా లేక మురుగు నీరు రోడ్ల మీద పారుతోందన్నారు. రోగాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

డీఈ సుదర్శన్‌రెడ్డికి అదనపు బాధ్యతలు

నిజామాబాద్ సిటీ : మున్సిపల్ కార్పొరేషన్‌లో డీఈగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్.సుదర్శన్ రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. మున్సిపల్ ఈఈగా అదనపు బాధ్యతలు ఇస్తూ సీడీఎంఏ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. సుదర్శన్‌రెడ్డి డిసెంబర్ 30, 2025న పదవీవిరమణ పొందనున్నారు. కొత్త ఈఈ వచ్చే వరకు సుదర్శన్ రెడ్డి ఆ పదవిలో కొనసాగనున్నట్లు తెలిసింది.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ఇందల్వాయి: గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని మండలానికి చెందిన పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఎంపీడీవో అనంత్ రావుకి బుధవారం వినతి పత్రం అందించారు. వేతనాలు చెల్లించక పోతే గురువారం నుంచి పారిశుద్ధ్య పనుల్లోకి రాబోమని తెలిపారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు మాదరి గంగారాం, ఉపాధ్యక్షులు తలారి రాజు, కార్మికులు మల్లయ్య, నగేష్, అశోక్, ఆశన్న తదితరులున్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



ధర్పల్లిలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



కన్యాకాపరమేశ్వరాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ధర్పల్లి/డిచ్‌పల్లి/ఖలీల్‌వాడి : మండల కేంద్రంలోని గల దివ్యాంగుల పాఠశాలలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బతుకమ్మ పండగ విశిష్టతను దివ్యాంగ విద్యార్థులకు సిబ్బంది వివరించారు. అనంతరం స్పీచ్ థెరపీ, వ్యక్తిగత కార్యక్రమాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలను చేశారు. కార్యక్రమంలో సీసీ బుచ్చన్న, రాధిక, రేణుక సిబ్బంది పాల్గొన్నారు. డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్‌లో, మండలవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి పాల్గొని ఆయన మాట్లాడారు. ఎక్సైజ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, భోజన్న, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

సంస్కార భారతి ఆధ్వర్యంలో ..

నిజామాబాద్ రూరల్: నగరంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సంస్కార భారతి ఇందూరు మహనగర్ ఆధ్వర్యంలో బతకమ్మ సంబురాలను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్తమ బతుకమ్మ అలంకరణ పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి అధ్యక్షులు పాల్తి రవికుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర గుప్తా, కోశాధికారి మామిడి శేఖర్ గుప్తా, సంస్కార భారతి మాతృశ్రీ కన్వీనర్ సముద్రాల మాధురి , వరలక్ష్మి, శ్రీలత, నాగుర్తి శంకర్, రమణాచారి, కందకుర్తి ఆనంద్, పవన్ కుమార్, బెజ్జం శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఏడో బెటాలియన్‌లో..



ఎక్సైజ్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలో పాల్గొన్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి



బతుకమ్మ ఉత్తమ అలంకరణకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

బధిరుల కోసం ఆవిర్భవించిందే సంజ్ఞల భాష



బధిరులతో ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్ నాగారం: బధిరుల కోసం ఆవిర్భవించిందే సంజ్ఞల భాష అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. అంతర్జాతీయ సంజ్ఞల భాష దినోత్సవం సందర్భంగా డెఫ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిజామా బాద్ ఆధ్వర్యంలో నాన్ గెజిటెడ్ ఆఫీస్ యూనియన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ హాజరై మాట్లాడారు. బధిరుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేని కోరగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీడీపీవో సౌందర్య , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ల లక్ష్మి నారాయణ,భూపతి ,డీఈడబ్ల్యూఏ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 11న చలో హైదరాబాద్

నిజామాబాద్ అర్బన్ : ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 11న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగ జేఏసీ కన్వీనర్ కేశపురం రమేష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈ నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి వచ్చే మహిళా ఉపాధ్యాయులు నీలిరంగు చీరను ధరించాలని పురుషులు నీలిరంగు టీ షర్టు ధరించాలని పేర్కొన్నారు. నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ రవీందర్ కో కన్వీనర్ రమణాచారి మల్లికార్జున్ వినోద్ కుమార్ అనంత్ విజయ్ సాయినాథ్ నర్సింగ్ రావు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్య నారాయణ గౌడ్ అన్నా రు. ఆర్మూర్ ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీలో మత్తు పదార్థాలు, గంజాయి నివారణపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కాలేజీ ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ, సామాజిక సేవకుడు పట్వారి తులసీ, లక్ష్మణ్, స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి



నిజామాబాద్ అర్బన్: నగరంలోని ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సేవ పతకం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాలేజీ చైర్మన్ డాక్టర్ మారయ్య గౌడ్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ భూమయ్య, కో ఆర్డినేటర్లు శ్యామ్ కుమార్, వేణుగోపాల్, డా.తక్షశి ల, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్ సిటీ : జిల్లాకేంద్రంలోని సుందరయ్య కాలనీలో సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నాయకులు కోరారు. బుధవారం సీపీఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఐదో డివిజన్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేయాలని కోరారు. సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సీపీఎం నగర కార్యదర్శి సుజాత కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు హైమద్, భీమశంకర్, జలేక నరసమ్మ, రహిమ, వరలక్ష్మి, గంగాధర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవం



సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సత్యశోధక్ సమాజ్ స్థాపించిన మహత్మ జ్యోతీరావుబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల చిత్ర పటాలకు ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సత్యశోధక్ సమాజ్ ఆశయ సాధనకు పాటుపడదామన్నారు. పూలే స్ఫూర్తితో వివక్షత లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పరిశీలన



ధర్పల్లి: మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం గ్రామస్తులు దరఖాస్తు చేసుకోవడంతో అసలైన లబ్ధిదారులను గుర్తించేందుకు బుధవారం తహసీల్దార్ శాంత, ఎంపీడీవో లక్ష్మారెడ్డి దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వారికి సొంత ఇల్లు, స్థలాలు, అద్దె ఇంట్లో ఉంటున్నారా అనే కోణంలో పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అసలైన లబ్ధిదారులను గుర్తించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నిజామాబాద్ అర్బన్ : అక్టోబర్ 25, 26, 27 తేదీలలో జరగబోయే యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రవి తిరుపతిలు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆర్అండ్‌బీగెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రథమ మహాసభలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో నాగరాజు సూరి మహేష్ వేణు అభిషేక్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,19,300	వెండి(కిలో)	1,44,500
22 క్యారెట్స్	1,110,075	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	80
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	50	100	దోసకాయ	25	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	50	100	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	80	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	35	70
పాలకూర	50	100	కరివేపాకు	40	80
మెంతికూర	70	140	చామగడ్డ	30	60
కొత్తిమీర	50	100	చిక్కుడుకాయ	30	60
పుదీనా	50	100	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	50	100			

-సుభాష్‌నగర్

సంక్షిప్తం

ఎస్సీ,ఎస్టీ కోర్టు ప్రభుత్వ న్యాయవాది దయాకర్‌గౌడ్ సన్మానం



నిజామాబాద్ నాగారం: జిల్లా ఎస్సీ,ఎస్టీ కోర్టు ప్రభుత్వ న్యాయవాది(పీపీ)గా నియమితులైన దయాకర్‌గౌడ్‌ను బుధవారం మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గైని గంగారాం, జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్‌కుమార్‌లు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, మాల మహానాడు రూరల్ మండల అధ్యక్షులు బేగరి శోభన్, నగర ప్రధాన కార్యదర్శి ఆసది విద్యాసాగర్ పాల్గొన్నారు.

కాకయ్య ఆలయ భూమి వివాదంపై విచారణ

ఆర్మూర్: నందిపేట మండలం తల్వేద గ్రా మంలో వివాదాస్పదంగా మారిన కాకయ్య ఆ లయ భూమిపై ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా బుధవారం విచారణ జరిపారు. గ్రామంలోని 403/1, 403/2 సర్వే నెంబర్‌లో ని ఆలయ భూమిని గడ్డం గంగారెడ్డి అనే వ్యక్తి కబ్జా చేసి రైస్ మిల్లును ఏర్పాటు చేశారని గ్రా మస్తులు కొన్నేళ్లుగా ఆరోపిస్తూ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. మరో వైపు ఈ వివాదాస్పద స్థలంలో అక్రమంగా ఇంటి నెంబర్లు కూడా కేటాయించారంటూ గ్రామస్తులు ఆర్మూ ర్ సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఫిర్యాదుదారులతో పాటు రెవెన్యూ, మండల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధుల ను, దేవాదాయశాఖ కమిషనర్‌ను విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామస్తులు ఆర్మూర్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి తరలి వచ్చారు. ఇరువర్గాలతో మాట్లాడి సమస్య మూలాలపై సబ్ కలెక్టర్ విచారణ జరిపారు

ఆర్టీసీని ఆదరించాలి

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఆర్టీసీ అందిస్తున్న సే వలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దసరా, బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం డిపో ప్రత్యేకంగా 65 బస్సులను నడపడుపుతుందన్నారు. ఈనెల 27 నుంచి అక్టోబర్ 6 వరకు సెమీ-డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని, లహరి ఏసీ, డీలక్స్ అండ్ నాన్ ఏసీ సరీ్వసుల్లో ప్రయాణించిన ప్రయణికుల కు లక్కీ డ్రా ఉంటుందన్నారు. ఇందులో గెలు పొందిన వారికి మొదటి బహుమతి రూ.25 వేలు, రెండోది రూ.15000, మూడోది రూ.10000 ఇస్తామన్నారు. ప్ర యాణం ముగిసిన తర్వాత టికెట్ వెనుక పేరు, అడ్రస్, ఫోన్ నెంబర్ రాసి బస్టాండ్‌లో ఏ ర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్‌లో వేయాలన్నా రు. ఆర్టీసీ ప్రవేశ పెట్టిన 'యాత్రా దానం' కా ర్యక్రమానికి దాతలు, ఎన్ఆర్ఐలు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు విరాళాలు అందజేసి భాగస్వాములు కావాలని కోరారు.